www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -114 బుధవారం 23 జూలై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## మాకు ఏది అవసరమో అదే చేస్తాం

: ఈయూ ఆంక్షలపై భారత్ స్పందన

రష్యా నుంచి క్రూడ్ దిగుమతి చేసుకుంటున్న భారత్

ఇటీవలే అమెరికా హెచ్చరిక

ఇప్పుడు అదే బాటలో యూరోపియన్ యూనియన్

జాతీయ ప్రయోజనాలే ముఖ్యమన్న భారత్



2లో.

## నకిలీ ఓటర్లను తొలగించడం కోసమే

ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం

ఎస్ఐఆర్ నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడం కోసమేనన్న ఈసీ

సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన ఈసీ

ఎస్ఐఆర్‌ను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా చిత్రీకరిస్తున్నాయన్న ఈసీ



2లో.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు...!!



ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం

అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం

కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి

రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు

మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క


హైదరాబాద్,**జులై 22 ప్రజావినికిడి** ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మిగతాది 2లో...

# ధన్‌ఖడ్ స్థానంలో ఎవరు..?

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పై దృష్టి

బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలిసివచ్చే ఛాన్స్

ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ,**జులై 22 ప్రజావినికిడి** ,
ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. ఆయన రాజీనామా వెంటనే అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ మేరకు ధన్ ఖడ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు సంతకం చేసి లేఖను హెూంశాఖకు పంపించారు. కాగా, సోమవారం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కాగా చైర్మన్ హెూదాలో జగదీప్ ధన్ ఖడ్ రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించారు.తొలిరోజు కార్యకలాపాలు ముగిసి సభ మంగళవారానికి వాయిదా పడిన తర్వాత ధన్ ఖడ్ తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్ల ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు.మిగతాది 2లో...

## రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎం

ఢిల్లీకి వెళ్లడంలో అర్ధ సెంచరీ సాధించారన్న కవిత

బీసీ రిజర్వేషన్లపై జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహం



## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి

పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం



హైదరాబాద్**జులై 22 ప్రజావినికిడి** ,
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా మిగతాది 2లో...



2లో.

## తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

కొన్ని జిల్లాలకు రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

## ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

మంత్రుల ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి

బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్




## దద్దరిల్లిన పార్లమెంట్

బీహార్‌లోని ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాల ఆందోళన

ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు

రెండోరోజూ వాయిదాల పర్వం..

ఉభయ సభలు నేటికి వాయిదా



న్యూఢిల్లీ**జులై 22 ప్రజావినికిడి** ,
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా రెండోరోజూ ఎలాంటి చర్చ లేకుండా సాగాయి. బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితాను సవరిస్తుండటాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు మంగళవారం ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో, రాజ్యసభలో ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ మిగతాది 2లో...

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల



హైదరాబాద్,**జులై 22 ప్రజావినికిడి** ,
తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

## మాకు ఏది అవసరమో అదే చేస్తాం

### : ఈయూ ఆంక్షలపై భారత్ స్పందన

న్యూఢిల్లీ,**జులై 22 ప్రజావినికిడి ,**
యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఆంక్షలు మరియు పాశ్చాత్య దేశాల ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యా నుంచి చమురు దిగుమతులపై భారతదేశం తన వైఖరిని స్పష్టం చేసింది. భారతదేశం తన ఇంధన భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నొక్కిచెప్పారు. ప్రజలకు ఇంధన భద్రత కల్పించాలనే భారతదేశ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు, ముఖ్యంగా యూరోపియన్ భద్రతా సంక్షోభం నేపథ్యంలో ప్రపంచ ఇంధన మార్కెట్లో ద్వంద్వ ప్రమాణాలకు వ్యతిరేకంగా హెచ్చరించారు. మాకు ఏది అవసరమో అది చేస్తాం అని మిస్రీ స్పష్టం చేశారు.
రష్యా నుంచి ముడిచమురును శుద్ధి చేసి, దాన్నుంచి వచ్చిన ఇంధనాలను, జెట్ ఫ్యూయల్ ను యూరప్‌కు ఎగుమతి చేసే భారత్, టర్కీ, యూఏఈ వంటి దేశాలపై యూరోపియన్ యూనియన్ విధించిన కొత్త ఆంక్షలు ప్రభావం చూపుతాయని అంచనా. ఇప్పటికే, భారతదేశం నుంచి యూరప్ దేశాలకు పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులలో గణనీయమైన తగ్గుదల నమోదైంది.
ఇటీవల అమెరికా కూడా రష్యా చమురును దిగుమతి చేసుకుంటే తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని భారతదేశం, చైనా, బ్రెజిల్ వంటి దేశాలను హెచ్చరించింది. ఈ పరిణామాలు భారతదేశం తన ఇంధన అవసరాలను తీర్చడానికి రష్యా చమురుపై ఆధారపడటం కొనసాగిస్తుందని స్పష్టం చేసింది. జాతీయ ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత అని తన వైఖరిని పునరుద్ఘాటించింది.

## నకిలీ ఓటర్లను తొలగించడం కోసమే

### ఎస్ఐఆర్‌పై వివరణ ఇచ్చిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,**జులై 22 ప్రజావినికిడి ,**
నకిలీ ఓటర్లను జాబితా నుంచి తొలగించడమే లక్ష్యంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం చేపట్టామని, దీనివల్ల ఓటర్లకు ఎలాంటి నష్టం ఉండదని ఎన్నికల సంఘం (ఈసీ) స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఈసీ కౌంటర్ దాఖలు చేసింది.
సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై నిన్న ఈసీ కౌంటర్ దాఖలు చేసింది. బీజేపీ, దాని మిత్రపక్షాలకు లబ్ధి చేకూరే విధంగా బీహార్ ఓటర్ల జాబితాలో మార్పులు చేశారన్న ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ మరోమారు తోసిపుచ్చింది. ఈసీ తన రాజ్యాంగ బాధ్యతలను నిర్వర్తిస్తోందని తెలిపింది. అయితే, కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఎస్ఐఆర్?ను తప్పుగా చిత్రీకరిస్తున్నాయని సుప్రీంకోర్టు దృష్టికి ఈసీ తీసుకొచ్చింది.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఎస్ఐఆర్?ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.అయితే, ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడీ కార్డును పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. ఈసీని అనుమానించడానికి ఏమీ లేదని, ఈ అంశంపై మరింత విచారణ జరగాల్సి ఉన్నందున విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది.

## తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్

### భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

హైదరాబాద్ **జులై 22 ప్రజావినికిడి ,**
తెలంగాణ రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో హైదరాబాద్ నగరంతో సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.రాష్ట్రంలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు.

## దద్దరిల్లిన పార్లమెంట్

**(మొదటి పేజి తరువాయి)**
సింగ్ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు వినిపించుకోలేదు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాల హోరెత్తించారు. దీంతో ఉభయ సభల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రతిపక్షాల సభ్యుల ఆందోళనతో ఉభయసభలు తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదాపడ్డాయి. ఆ తరువాత పునఃప్రారంభమైనప్పటికీ పరిస్థితుల్లో ఏం మార్పు రాలేదు. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు వాయిదాపడ్డాయి. తిరిగి ప్రారంభమైన సభల్లో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో ఉభయసభలు నేటికి వాయిదా పడ్డాయి.ఖ
పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాల ఆందోళన
బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీల నేతలు పార్లమెంట్‌లో ఆందోళన చేపట్టారు. మంగళవారం పార్లమెంట్ ఉభయ సభల ప్రారంభానికి ముందు మకర ద్వారం ఎదురుగా ప్రతిపక్ష ఇండియా బ్లాక్ పార్టీల నేతలు ప్లకార్డులు చేబూని ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాల హోరె త్తించారు. ప్రభుత్వ రివ్యూ ఉద్దేశం, చట్టబద్ధ తను స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందో ళనలో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పి నేత అఖిలేష్ యాదవ్, డీఎంకె నేతలు కనిమొళి, టిఆర్ బాలు, ఎ.రాజా, ఆర్‌జేడీ ఎంపీలు మీసా భారతి, మనోజ్ కుమార్ ఝా, సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, రాధాకృష్ణన్ తదితర పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. అంతకుముందు రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అధ్యక్షతన ఇండియా బ్లాక్ పార్టీల నేతల సమావేశం జరిగింది. పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

## రేవంత్ రెడ్డి ఫ్లైట్ మోడ్ సీఎం

### ఢిల్లీకి వెళ్లడంలో అర్ధ సెంచరీ సాధించారన్న కవిత
### బీసీ రిజర్వేషన్లపై జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని ఆగ్రహం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర విమర్శలు చేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఫ్లైట్ మోడ్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఆయన ఈ రోజు కూడా ఢిల్లీకి వెళుతున్నారని, దేశ రాజధానికి వెళ్లడంలో ఆయన ఇప్పటికే అర్ధ సెంచరీ సాధించారని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇన్నిసార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లపై మాత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఒప్పించే ప్రయత్నం చేయలేదని మండిపడ్డారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి గట్టిగా మాట్లాడాలని సూచించారు.హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ, పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారని, అయితే బీసీలు పార్టీల పరంగా రిజర్వేషన్లు కోరుకోవడం లేదని తెలిపారు. చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లను వారు కోరుకుంటున్నారని తెలిపారు. రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళితే బీసీ బిడ్డలు వారిని వదిలి పెట్టరని హెచ్చరించారు.బీసీ రిజర్వేషన్ల అంశంపై రెండు జాతీయ పార్టీలు మోసం చేస్తున్నాయని కవిత ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడుతున్న మాటలు బాధాకరమని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి గతంలోనే పంపించినప్పటికీ రాష్ట్రపతి వద్ద పెండింగులో పెట్టి తిరిగి పంపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
బిల్లుకు మతపరమైన రంగు పులిమి బీజేపీ బిల్లును పాస్ చేయడం లేదని విమర్శించారు. గుజరాత్‌లో ఎలాంటి రిజర్వేషన్లు ఇచ్చారో అందరికీ తెలుసని, తెలంగాణ విషయంలో మాత్రం బీజేపీ మరో రకంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ 50 శాతానికి పైగా రిజర్వేషన్లను అమలు చేస్తోందని కవిత వెల్లడించారు. దక్షిణాది రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి న్యాయస్థానాల పరిధిలో ఉందని సాకులు చెబుతోందని విమర్శించారు. బీసీ బిడ్డలను రిజర్వేషన్లకు దూరంగా ఉంచాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## ధన్‌ఖడ్ స్థానంలో ఎవరు..?

**(మొదటి పేజి తరువాయి)**
ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన రాజీనామా లేఖను సమర్పించారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని రాష్ట్రపతిని కోరారు. కాగా, ఉపరాష్ట్రపతితో పాటు పలు పదవులు నిర్వర్తించిన జగదీప్ ధన్ ఖడ్ దేశానికి ఎంతో సేవలందించారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ధన్ ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ముర్ము ఆమోదం తెలిపిన తర్వాత ప్రధాని మోదీ ఈ మేరకు ట్వీట్ చేశారు.
ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈనేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు- తెలుస్తున్నది. బీజేపీతోపాటు- ఎన్డీయే పక్షాలకు చెందిన నేతనూ ఈ పదవి దక్కనుందని సమాచారం. ఈ నేపథ్యంలో జనతాదళ్ (యునైటెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. త్వరలో బీహార్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అదే రాష్ట్రానికి చెందిన హరివంశ్‌ను ఇందుకు ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు. రాజకీయంగా అ అవకాశాన్ని మోడీ ఉపయోగించుకునే తీరుతారని అంటున్నారు. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాలలో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థికశాస్త్రంలో పీజీ చేసియన ఆయన జర్నలిజ్యంలో డిప్లొమా అందుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు చాలా ఏండ్లు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రవివర్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

## శాటిలైట్ సర్వే ద్వారా పంట వివరాలు...!!

**(మొదటి పేజి తరువాయి)**
మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీప్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

### మంత్రుల ఫోన్లూ ట్యాప్ అవుతున్నాయి -బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్

హైదరాబాద్,**జులై 22 ప్రజావినికిడి ,**
ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ పారదర్శకంగా నడుస్తుందన్న నమ్మకం లేదని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బిఆర్ఎస్ తరపున కోరుతున్నట్లు ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని.. హైకోర్టుకు నివేదిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ అభద్రతాభావంలోకి నెట్టేశారని, భారత రాష్ట్ర సమితి కీలక నేతలతోపాటు- రాష్ట్ర మంత్రుల ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్ కో ఢాంటే అన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు-.. తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి



ట్యాపింగ్ చేయిస్తున్నారని తెలిపారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ఆ సంభాషణకు సంబంధించి ఓ మంత్రిని పిలిపించుకుని క్లాస్ తీసుకున్నారని చెప్పారు.
ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తూనే రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి భాజపా కూడా మద్దతిస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ప్రైవసీ లేకుండా పోయింది. సీఎం అక్రమ ఆదేశాలు, మెప్పు కోసం రాజ్యాంగ హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల్ని వదలబోం. కేసీఆర్, కేటీఆర్ కాదు.. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న రేవంత్‌రెడ్డి ముందు జైలుకు వెళ్తారు. సిట్‌కు ఇప్పటికే నేను సమాధానం పంపించాను. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్క అధికారినే పదే పదే విచారణకు పిలవడం సరికాదు. ఇతర అధికారులను కూడా పిలిచి విచారించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

**(మొదటి పేజి తరువాయి)**
తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో
లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్యో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో దారుణం..

# పదేళ్ల బాలికపై అత్యాచారం..



**ప్రజావినికిడి, (శంషాబాద్):జులై 22,** శంషాబాద్ లో దారుణం చోటుచేసుకుంది. పదేళ్ల బాలికపై ఓ యువకుడు అత్యాచారం చేసిన సంఘటన శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం నాడు తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం గుజరాత్ రాష్ట్రానికి చెందిన సంజయ్ అలియాస్ ఇర్ఫాన్ హుస్సేన్ కొన్నేళ్ల క్రితం బతుకుదెరువు కోసం శంషాబాద్ కు వలస వచ్చాడు. మంగళవారం తెల్లవారుజామున అతడు మద్యం మత్తులో శంషాబాద్ పట్టణంలోని ఇందిరా హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఫ్లైఓవర్ కింద పదేళ్ల బాలికపై అత్యాచారానికి వడిగట్టాడు.స్థానికులు కుటుంబ సభ్యుల సమాచారంతో ఇన్స్పెక్టర్ బాలరాజు తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని నిందితుడిని అరెస్టు చేశారు. బాధితురాలు స్థానికంగా కుటుంబ సభ్యులతో కలిసి యాచిస్తూ జీవనం సాగిస్తూ ఉంటుందని పోలీసులు తెలిపారు. బాలికను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి, పరీక్షలు నిర్వహించగా బాలికపై అత్యాచారం జరిగినట్టు వైద్యులు నిర్ధారించారు. శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


# మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలి..

### రామావత్ ధర్మనాయక్...



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలని మర్రిగూడ మండల ప్రజలు కోరారు. ప్రజాపాలనలో భాగంగా మంగళవారం నాంపల్లి గాంధీభవన్ లో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ప్రస్తుతం మర్రిగూడ మండలం నల్లగొండ జిల్లాలో కలదు,మర్రిగూడ మండలానికి నల్లగొండ 60 కిలోమీటర్లు దూరం ఉంది.ప్రజల అవసరాల నిమిత్తం నల్లగొండకు వెళ్లాలంటే సరైన బస్సు సౌకర్యాలు లేకపోవడం,మర్రిగూడ మండలం నుండి నల్లగొండ జిల్లాకు వెళ్లాలంటే మూడు గంటల సమయం పడుతుంది,అదే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలంటే 40 నిముషాలు పడుతుంది,మాకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం దగ్గరగా ఉన్న సందర్భంగా అన్ని వసతులకు ఇబ్రహీంపట్నం మాకు దగ్గరవుతుంది.కాబట్టి మా మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో విలీనం చేయాలని మర్రిగూడ మండల ప్రజలు వినతి పత్రం లో కోరారు. వినతిపత్రం సమర్పించిన వారు (గిరిజన సంస్కృతి)ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు రామావత్ ధర్మనాయక్, జనంకలం సంపాదకులు నల్ల యాదయ్య ఉన్నారు.

## సచివాలయంలో కవి అందెశ్రీ రచించిన నిప్పులవాగు పుస్తకాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అందజేత..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
ప్రముఖ కవి అందెశ్రీ తాను రచించిన నిప్పులవాగు పుస్తకాన్ని మంగళవారం నాడు సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శాలువతో అందెశ్రీని సత్కరించారు.అందెశ్రీ తన మాటల గొంతుతో తెలంగాణా దర్పాన్ని, ప్రజాస్వామ్య భావాన్ని, ప్రకృతి ప్రేమను స్ఫురింపజేసిన వ్యక్తి అని ఉద్యమకాలంలో జనసమూహాన్ని ఏకీకరించిన పాటలతో గుర్తింపు పొందిన ప్రజాకవి అని మంత్రి పొంగులేటి కొనియాడారు.అందెశ్రీ రచించిన జయ జయహే తెలంగాణ, జననీ జయకేతనం గీతం తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని, 2014లో తెలంగాణ రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటించిందని గుర్తు చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన జక్కిడి శివ చరణ్ రెడ్డి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు 20 శాతం సీట్లను కేటాయించాలని రేవంత్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేసిన అర్హత గల యువజన కాంగ్రెస్ నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చి
సీట్ల కేటాయింపులో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్లు

**మొదటి దశలో జిహెచ్ఎంసీ పరిధిలో**

**జీవనోపాధికి ఇబ్బంది లేకుండా పేదలు ఉన్నచోటే జి౦3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం**

**స్థలాల గుర్తింపుపై నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమావేశం**

**రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటనే జి౦3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో హౌసింగ్ అధికారులతోపాటు జిహెచ్ఎంసీ కమీషనర్, హైదరాబాద్, రంగారెడ్డి,మల్కాజ్‌గిరి మేడ్చల్,సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లతో పట్టణాలలో ఇందిరమ్మ ఇండ్లు,2 బిహెచ్‌కే ఇండ్లపై సుదీర్ఘంగా సమీక్షించారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్‌కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఇష్టపడడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్లలోకి పేదలు వెళ్లడం లేదని, ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని త్వరలో మొదటిదశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు. పట్టణ పరిధిలోని మురికివాడల్లో నివసిస్తున్న వారికి అక్కడే జి౦3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి వీలుగా స్థలాలను గుర్తించాలని సూచించారు.ప్రభుత్వ స్థలాలు,ప్రైవేటు వ్యక్తులకు చెంది పేదల అధీనంలో ఉన్న స్థలాలతో పాటు కబ్జాకు గురైన ప్రాంతాలను కూడా గుర్తించాలని, అదేవిధంగా భూదాన్ భూములను పేదల ఇండ్ల కోసం వినియోగించే వెసులుబాటు ఉన్నందున అటువంటి భూములను గుర్తించి సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని దీనికోసం ప్రతి జిల్లా కలెక్టర్ తమ పరిధిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు.జిహెచ్ఎంసీ పరిధిలో గల 166 మురికివాడలలో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని, ఇంతవరకు హైదరాబాద్ జిల్లాలో 106,సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడలలో సర్వే నిర్వహించి 25,501 కచ్చా ఇండ్లలో పేదలు ఉంటున్నట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. దీనిపై మరింత లోతైన పరిశీలన జరిపి ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది,జి౦3 పద్ధతిలో ఎన్నిఇందిరమ్మ ఇండ్లు నిర్మించవచ్చు అనే అంశాలపై ఈనెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో నియోజకవర్గానికి తొలి విడతగా ఇచ్చినట్లు 3,500 ఇండ్లకు బదులు పట్టణ నియోజకవర్గాల్లో జనాభాను దృష్టిలో పెట్టుకొని అదనంగా ఇండ్లను మంజూరు చేయాలని నిర్ణయించామని మంత్రిగారు తెలిపారు. 2 బిహెచ్‌కె ఇండ్లకు సంబంధించి సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరిల్లో కేటాయించిన వాటిలోకి హైదరాబాద్‌లో నివసిస్తున్నవారెవరూ అక్కడికి వెళ్లడం లేదని ఫలితంగా 30 వేల ఇండ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇండ్ల కేటాయింపు పొంది అక్కడ నివసించని వారందరికీ నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న 2 బి హెచ్ కే లను పూర్తిచేయాలని అలాగే వాటర్,కరెంట్,డ్రైనేజ్ వంటి కనీస వసతులను కల్పించి మిగిలిపోయిన 2 బి హెచ్ కే ఇండ్లను ఆగస్టు నెలాఖరులోగా కేటాయింపులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ విపి గౌతమ్,జిహెచ్ఎంసీ కమీషనర్ ఆర్‌వి కర్ణన్,నాలుగు జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హౌసింగ్ కాలనీస్ ఇన్స్పెక్షన్ యాప్‌ను మంత్రి పొంగులేటి ప్రారంభించారు.

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

**దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి..**

**ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి..**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదు..**

**లబ్ధిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి..**

**జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో**

**రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ ప్రజల ఆలోచనలు,ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
మంగళవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు.మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.
రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్,అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్ధిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు.
దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు.ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిపీవోలకు,జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు.
ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు
పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు,ఇసుక, సిమ్మెంట్,స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని,ఇది సరైన విధంగా లబ్ధిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళు న్న లబ్ధిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్-1,ఎల్-2,ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు.
రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్ధిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలన్నారు.

# కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ శిఖరం..కామ్రేడ్ వి.ఎస్..

**ప్రజావినికిడి ,(కుత్బుల్లాపూర్):**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సుందరయ్య భవన్ నందు కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ వి ఎస్ అచ్యుతానందన్ మృతికి సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మేడ్చల్ జిల్లా నాయకులు,బాచుపల్లి మండల సిపిఎం కార్యదర్శి కామ్రేడ్ బి వెంకటరామయ్య మాట్లాడుతూ,కామ్రేడ్ అచ్యుతానందన్ కేరళలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. కామ్రేడ్ వివిఎస్ 17 ఏళ్ల వయసులో కమ్యూనిస్టు పార్టీలో చేరారని సుమారు ఎనిమిదిన్నర దశాబ్దాల పాటు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి పార్టీలో కీలకమైన అనేక బాధ్యతలను నిర్వర్తించారన్నారు. సిపిఎం పార్టీ అగ్రస్థాయి నాయకులుగా,పోలిట్ బ్యూరో సభ్యులుగా సమర్థతకు



మారుపేరుగా కార్య దక్షుడిగా నిల్చారన్నారు. కుట్టనాడ్ భూస్వాముల చేతుల్లో భయంకరమైన దోపిడికి గురవుతున్న వ్యవసాయ కార్మికుల మధ్య ఉంటూ వారితో కలిసి పనిచేసే బాధ్యతలను ఆయనకు పార్టీ నాయకులు కృష్ణ పిళ్ళై అప్పగించారు అన్నారు.ట్రావెన్కోర్ దివాన్ కు వ్యతిరేకంగా పున్నాప్ర వాయిలర్ తిరుగుబాటు సమయంలో వివిఎస్ అజ్ఞాతవాసంలోకి వెళ్లాల్సి వచ్చింది అన్నారు.తరువాత వీఎస్ అరెస్టు అయిన తర్వాత కస్టడీలో ఆయన తీవ్ర వేధింపులను ఎదుర్కొన్నారు అన్నారు.1980 నుంచి 1991 వరకు సిపిఎం కేరళ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన పని చేశారు అన్నారు. కేరళ అసెంబ్లీకి 7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు అన్నారు.రెండు పర్యాయాలు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారు అన్నారు.2006 నుండి 2011వరకూ కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టపరమైన పాలనాపరమైన చర్యలు చేపట్టారు అన్నారు.ఆయన మృతి పార్టీకి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని వారి యొక్క ఆదర్శవంతమైన కమ్యూనిస్టు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంతోష్ మండల నాయకులు ఎం.చంద్రశేఖర్,బాల వెంకటేశ్వరరావు మరియు నాయకులు అక్బర్ మల్లేష్ రవి తదితరులు పాల్గొని కామ్రేడ్ వి ఎస్ కు నివాళులర్పించారు.

# బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో కాలనీవాసుల తో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి..




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** మంగళవారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కాలనీలో పర్యటించడం జరిగింది.
ఈ సందర్భంగా కాలనీలో వర్షపు నీరు రోడ్లపై చేరి నీరు నిల్వ ఉంటుందని వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని,మరియు కాలనీలో కొంతమేర రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని,వీధి దీపాలు పెట్టించాలని కాలనీ సభ్యులు కార్పొరేటర్ గారినీ కోరడం జరిగింది.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, త్వరలోనే కాలనీలో ఒకటొకటిగా ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,యాదగిరి, ప్రతాప్,సుధాకర్ రావు. మల్లారెడ్డి,బుచ్చిరెడ్డి,దయాకర్ రెడ్డి, నరేందర్,శ్యామ్ సుందర్ రెడ్డి మల్లారెడ్డి,యాదయ్య,వీరేష్ గౌడ్ లక్ష్మీనారాయణ రెడ్డి అదేవిధంగా పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మైనంపల్లి హన్మంత్ రావుపై అనుచిత వ్యాఖ్యలు తగదు..

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద..ఎమ్మెల్సీ శంబిపూర్రాజు పై ఫైర్.. -జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరు ప్రభాకర్ రెడ్డి..**

**(కుత్బుల్లాపూర్): ప్రజావినికిడి**
బిఆర్ఎస్ ప్రభుత్వం హాయామ్ లో ప్రజలు ఎంతో నష్టపోయారని తమ స్థాయిని మరిచి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మైనంపల్లి హన్మంత్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎమ్మెల్సీ శంబిపూర్ రాజులకు కౌంటర్ఇస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమం పేరుతో దుండిగల్ మున్సిపాలిటీలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తన తమ్ముడికి, మరదలికి పదవులు తెచ్చుకున్నాడని.. ఉద్యమకారులను మాత్రం గాలికి వదిలేసాడనీ దుయ్యబట్టారు. విలువల గురించి మాట్లాడి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ దిగజారి మాట్లాడటం లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ ల మధ్య ఎన్నికల



సమయంలో గొడవలు వస్తే ఇద్దరి మధ్య సయోధ్య కుదిరిచింది మైనంపల్లి కాదా అని గుర్తు చేశారు. 10 సంవత్సరాలు ఆయన తో ఉన్నారు ఆయన ఏంటో మీకు తెలవదా ఇవన్నీ కక్ష సాధింపు చర్యలు తప్ప మరొకటి కాదని..పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ లో మీకు రాజకీయ బిక్ష పెట్టిన వ్యక్తి మైనంపల్లి హనుమంతరావు అని ఆయన విమర్శించడం మీ స్థాయి తగదని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారు దానిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీలో ఉన్న ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి మైనంపల్లి హనుమంతరావు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు లు చేస్తున్నారని రాష్ట్ర ప్రజల ప్రగతి అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే చేయూతనిచ్చి సహకారం అందించాలని అభివృద్ధి అడ్డుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపోచంపల్లి మాజీ సర్పంచ్ యాదగిరి బౌరంపేట మాజీ సర్పంచ్ యాదిరెడ్డి కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డి కొత్తగూడెం యాదగిరి శంబిపూర్ శంకర్ గాగిల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ వార్డులో ఫస్ట్ క్లాస్ సౌకర్యాలు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**రూ.1.62 కోట్లతో సిసి రోడ్లు,డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన..**

**తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, వార్డు ప్రజలు..**

**ఎమ్మెల్యేను ఘనంగా సంబంధించిన స్థానికులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మున్సిపాలిటీలో ఫస్ట్ వార్డును ఫస్ట్ క్లాస్ గా సౌకర్యాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూక్ నగర్ 1వ వార్డులో రూ. 1.62 కోట్ల నిధుల అభివృద్ధితో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర స్థానిక ప్రజలు నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఒకటవ వార్డులోని రహీముద్దీన్ ఇంటి నుండి ధర్మయ్య ఇంటి వరకు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా అబ్దుల్ హకీం ఇంటి నుండి అమృత ఇంటి వరకు సిసి రోడ్డు, అంజద్ ఖాన్ ఇంటి నుండి స్నేహ ఇంటి వరకు మహమ్మద్ కలీం ఇంటి నుండి వెంకట్ గుండు ఇంటి వరకు శిష్యుడు పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా అంతర్గత డ్రైనేజీ నిర్మాణం కోసం రఘు ఇంటి నుండి పుల్లయ్య ఇంటి వరకు, అలాగే బషీర్ అహ్మద్ ఇంటి నుండి నాగులపల్లి రోడ్డు, చంటి హౌస్ నుండి సోహెల్ ఇంటి వరకు రషీద్ ఇంటి నుండి మునవర్ ఇంటి వరకు అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ,గత పది ఏళ్లలో ఒకటో వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు గత పాలకులు చేపట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్థానిక నాయకులు ప్రజల ఆకాంక్ష మేరకు సిసి రోడ్డు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ను స్థానికులు పెద్ద ఎత్తున బ్యాండ్ బాజాలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కూడా కాంగ్రెస్ నాయకులు సత్కరించారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం అద్భుతం..మహా అద్భుతం..

**నువ్వు మొండిఘటం.. ఇలాంటివి నీకే సాధ్యం..**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై మంత్రి శ్రీధర్ బాబు ప్రశంసల వర్షం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నిత్యం జనాల్లో విహరించే వాడివి.. వాళ్ల సమస్యలు నీకు తెలిసినంతగా ఎవరికి తెలియవు..పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం నిజంగా అద్భుతం..మహా అద్భుతం..నువ్వో మొండిఘటం.. ఇలాంటివి నీకే సాధ్యం..అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. షాద్ నగర్ పట్టణంలో దాతల విరాళాలకు తన సొంత ఖర్చులను జోడించి ఎమ్మెల్యే నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలను చూసిన ఆయన మహాద్భుతం అంటూ కొనియాడారు. ప్రభుత్వ సహకారం లేకుండా ఇంత పెద్ద కళాశాలను నిర్మించాలనుకోవడం నిజంగా ప్రశంసనీయమన్నారు. కళాశాల నిర్మాణంలో సింహ భాగాన్ని తానే ఖర్చు పెడుతూ ఒక యజ్ఞంలో పనిని చేపడుతుండడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అన్నారు. ఈ కళాశాలలో అత్యాధునిక వసతులను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. అలా చేస్తే ఎమ్మెల్యేగా నీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్ను ఇంతగా ఎందుకు అభినందిస్తారో నీకు దగ్గరగా ఉంటారో ఇప్పుడు అర్థమైంది అంటూ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేతో అనడం విశేషం..ఇంత మంచి కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పనిసరిగా హాజరవుతారని స్పష్టం చేశారు. గతంలో కూడా మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ కళాశాలను చూసి ఎమ్మెల్యే సెల్యూట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో మంత్రి కూడా ఎమ్మెల్యే పై ప్రశంసల వర్షం కురిపిచడంతో వీర్లపల్లి అభిమానులు సంతోషపడుతున్నారు.

# ఆమనగల్లు: ఇద్దర బైక్ దొంగలు అరెస్ట్..




**ప్రజావినికిడి,(ఆమనగల్లు):**
జల్సాలకు అలవాటు పడి బైకులను చోరీ చేస్తున్న ఇద్దరిని మంగళవారం ఆమనగల్లు పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మాడుగుల మండలం.. నాగిళ్లకి చెందిన చాట్ల శివ ఈ నెల 21న తన బైకును బస్టాండ్లో పార్క్ చేసి వెళ్లాడు. ఆ బైకును ఫరూక్ నగర్ మండలం కొండన్నగూడకి చెందిన శ్రీకాంత్,శివ దొంగతనం చేశారు. బాధితుడు శివ ఫిర్యాదు మేరకు ఎస్ఐ దర్యాప్తు చేపట్టి దొంగలను పట్టుకున్నారు.

# గ్రామ దేవతలను బోనంతో కొలవడం మన సంస్కృతి..

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఎల్లంపల్లి,జోగామ్మ గూడ గ్రామాలలో పోచమ్మ మైసమ్మ బోనాలు
గ్రామ దేవతలను బోనంతో కొలవడం మన సంస్కృతి అని ఆశాఢ మాసంలో ప్రకృతిసిద్ధంగా వచ్చే వరదలు, అంటువ్యాధుల నుంచి మమ్మల్ని కాపాడు తల్లి అంటూ శక్తి స్వరూపమైన గ్రామ దేవతలను భక్తి శ్రద్ధలతో కొలుస్తూ ఆయురారోగ్యాలను, సుఖసంతోషాలను కలిగించమని మొక్కుకోవడమే ఈ బోనాల పండుగ ప్రధాన ఉద్దేశమన్నారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఫరుక్ నగర్ మండలం ఎల్లంపల్లి,జోగామ్మ గూడ గ్రామాలలో జరుగుతున బోనాల ఉత్సవాలకు అజరై అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాచగల్ల యాదయ్య,రాఘవేందర్ గౌడ్ జయంత్ రెడ్డి,దినేష్ సాగర్, చింతకాయల వెంకటయ్య,శీను,గడ్డం బాలరాజ్,గడ్డం కృష్ణయ్య సత్యం,నక్కల విష్ణు గౌడ్,శివ రాజు,కృష్ణ,సుధీర్, మధు,యుగేందర్ ఎస్ పి. శివ,గుట్ట రాజు, అభిలాష్ ఎల్లపల్లి గ్రామ యువకులు శ్రీశైలం యాదవ్,ఆనంద్, మహేందర్ యాదవ్,రవి,జెప్రవీణ్,బి. శివ,కె రాజు,వి. శ్రీశైలం వి. బార్లాజ్,మల్లేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆషాఢ మాసంలో బోనాల సందడితో

**చౌదరిగుడ గ్రామంలో ఘనంగా శ్రీ పోచమ్మ ,ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు**





**ప్రజావినికిడి,(శంషాబాద్):** శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగుడ గ్రామంలో అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో దరువులతో శ్రీ పోచమ్మ తల్లి,ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్న గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో అంబరాన్ని అంటే విధంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి గ్రామస్తులంతా అమ్మవారి దీవెనలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతోసుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నామని అదేవిధంగా సకాలంలో వర్షాలు బాగా కురిసి రైతన్నలు సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వారి బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులకు అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# నిజాంపై ధిక్కార స్వరం మన దాశరథి

## నివాళి అర్పించిన మాజీమంత్రి కెటిఆర్



హైదరాబాద్,**జులై 22 ప్రజావినికిడి**,:తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి కృష్ణమాచార్య అని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కవిగా, రచయితగా.. తన రచనలతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన దాశరథి శతజయంతి సందర్భంగా నివాళులర్పించారు.

నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించి ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు. రుద్రవీణ, అగ్నిధార, కవితాపుష్పకం, పునర్నవం, అమృతాభిషేకం, తిమిరంలో సమరం లాంటి సంకలనాలు, అద్భుత కావ్యాలు రచించారు. పీడిత ప్రజల గొంతుకగా జీవించిన దాశరథి తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం. అంతటి మహాకవిని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం సముచితంగా గౌరవించింది. వారి పేరిట సాహితీ పురస్కారాన్ని ఏర్పాటు- చేసి.. జయంతిని అధికారికంగా నిర్వహించింది. ఆ మహనీయుడి రచనలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.

-----

# ఉచితబస్సు ప్రయాణంలో రికార్డు

## 200 కోట్లకు చేరిన జీరో టిక్కెట్ల జారీ




హైదరాబాద్,**జులై 22 ప్రజావినికిడి** ,తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. మహాలక్ష్మి పథకంలో భాగంగా మంగళవారం వరకు 199.60 కోట్ల జీరో టికెట్లు- జారీ చేశారు. రేపటితో అంటే.. జులై 23వ తేదీతో 200 కోట్లకు ఈ జీరో టికెట్ల జారీ చేరనుంది. దీంతో ఏడాదిన్నర రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మహిళల సంక్షేమంతోపాటు- వారి సాధికారతకు పెద్ద పీట వేసినట్లు- అయింది. ఎన్నికల సందర్భంగా మహిళలకు ఇచ్చిన హామీని ఈ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది. తద్వారా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు- అయింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరిన జస్ట్ 48 గంటల్లోనే అంటే.. డిసెంబర్ 9వ తేదీన ఈ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం దేశప్రజలందరిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.

# విషాదం నింపిన బోనాల పండగ

## ఫుడ్ పాయిజన్‌తో ఒకరు మృతి

హైదరాబాద్,**జులై 22 ప్రజావినికిడ్,:** హైదరాబాద్ లో బోనాల పండుగ విషాదం నింపింది. ఒకే కుటుంబానికి చెందిన 8 మందికి ఫుడ్ పాయిజన్ అయ్యింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మిగతా ఏడుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ ఎల్బీ నగర్ లో ఈ విషాద ఘటన జరిగింది. హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎల్బీ నగర్ లోని చింతల కుంటలోని ఓ ఫ్యామిలీ బోనాల పండుగ సందర్భంగా తెచ్చుకున్న చికెన్ , బోటి కూరను తెల్లవారు జామున తిన్నారు. దీంతో ఒకే కుటుంబంలోని 8 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో ఆర్టీసీ కండక్టర్ మృతి చెందాడు. మిగతా ఏడుగురు కుటుంబ సభ్యులు చింతల కుంటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబం తిన్న ఆహారం శాంపిల్స్ ల్యాబ్ కు పంపించారు.

# గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ మైనర్ బాలుడు

**సత్తుపల్లి/జులై 22 ప్రజావినికిడి ,**




సత్తుపల్లి లో టూ వీలర్ పై గంజాయి తరలిస్తున్న ఓ మైనర్ బాలుడు పట్టుబడ్డాడు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో కల్లూరు ఏసీపీ ఏ.రఘు వివరాలు వెల్లడించారు. సత్తుపల్లి పట్టణ సీఐ టి శ్రీహరి, సత్తుపల్లి ఎస్సై పి ప్రదీప్ సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్, వాహనాలు తనిఖీ చేస్తుండగా సత్తుపల్లి పట్టణం వేంసూర్ రోడ్డు ఫారెస్ట్ అర్బన్ పార్క్ సమీపంలో సత్తుపల్లి బస్ స్టాండ్ వైపు నుంచి ఓ మైనర్ బాలుడు మోటార్ సైకిల్ పై వస్తున్నాడు. వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి పారి పోవుటకు ప్రయత్నించాడు. పోలీసులు బాలుడిని పట్టుకుని ఆపి విచారించగా అతను చెడు వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని గంజాయి కొనుక్కుని వచ్చి వాటిని చిన్న ప్యాకెట్లుగా చేసి ప్యాకెట్ రూ.500 లకు కావలసిన వారికి అమ్మేవాడు అని తెలిపారు. వచ్చిన డబ్బులు తన జల్సాలకు వాడుకుంటూ తన స్నేహితులతో కలిసి డబ్బులు లేనప్పుడు మోటార్ సైకిల్ దొంగతనాలు చేసి వాటిని అమ్మి వచ్చిన వాటితో ఒరిస్సా రాష్ట్రంలోని ఓ వ్యక్తి వద్దకు వెళ్లి గంజాయి కొనుక్కొని తీసుకొని వచ్చి పీల్చుతూ అమ్ముతూ జల్సా చేసేవాడు. అదే విధంగా సోమవారం సూర్యాపేట మధిర కు చెందిన ఇద్దరు స్నేహితులతో కలిసి గంజాయి కొనుగోలు చేయడానికి ఏలూరు, విజయవాడ, లో దొంగతనం చేసి మోటార్ సైకిల్ లను వేసుకొని ముగ్గురు కలిసి ఒరిస్సా రాష్ట్రంలోని ఒక వ్యక్తి వద్దకు వెళ్లి ఏడున్నర కేజీల గంజాయి కొనుగోలు చేశారు. విజయవాడలో దొంగతనం చేసిన మోటార్ సైకిల్ అతనికి ఇచ్చారు. మిగిలిన మోటార్ సైకిల్ లను ఏలూరు నుంచి తీసుకొచ్చిన ముగ్గురు కలిసి వస్తే పోలీసులు అనుమానం వస్తుందని సూర్యాపేట, మధిర కు చెందిన ఇద్దరు వ్యక్తులు సత్తుపల్లి కి బస్సులో రాగా బస్టాండ్లో వారు కనిపించకపోవడంతో ఇంటికి వేంసూర్ రోడ్డు వైపు కు వస్తున్నారు. పోలీసులు సత్తుపల్లి రోడ్ లో ఫారెస్ట్ అర్బన్ పార్క్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో వారిని చూసి పారిపోతుండగా పట్టుకొని అతని వద్ద నుంచి 7.560. గ్రాముల గంజాయి ఒక టూ వీలర్ స్వాధీన పరచుకొని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి, జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరు పరచినట్లు కల్లూరు ఏసీపీ ఏ రఘు విలేకరులకు తెలిపారు.

# పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి..

## రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ..

## ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న 8158 కోట్లు స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని షాద్ నగర్ ముఖ్య కడలిలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి ప్రభుత్వాలు అన్నారు. విద్యార్థులకు బకాయిలు విడుదల చేయకపోవడంతో తమ పై చదువుల కోసం సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన విద్యార్థులకు ఇవ్వాల్సిన 8158 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ ఎలాంటి ప్రకటన చేయకపోవడం




సిగ్గుచేటు అన్నారు. ఒక పక్క కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపాకుండా తరగతుల బహిష్కరిస్తున్న దుస్థితి నెలకొన్నది. దీని ద్వారా విద్యార్థులు తమ క్లాసులు నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్న విద్యా వ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అన్నారు. ఒక పక్క తల్లి దండ్రులు ఫీజులు కట్టలేక ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తు పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్నారు అని తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు 750 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి. రేవంత్ రెడ్డి విద్యా రంగానికి పెద్ద పీట వేస్తా అన్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు. నేటికి విద్యా రంగానికి విద్యాశాఖ మంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల తమ చిత్త శుద్ధి ఉన్నదో అర్థం అవుతుంది అన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ ఎప్పటికైనా స్పందించి వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పోరాటాలకు పూనుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ అధ్యక్షకార్యదర్శులు సుమయిర్,శివ శంకర్ టౌన్ ఉపాధ్యక్షులు అదిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు యూసుఫ్, మజర్,ఆరీఫ్,హర్ష, రెహమాన్, అబ్బు,సుభాన్, ఆరీఫ్,అయాన్, మహేష్,శమి, ఫాయ్యూమ్,వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కద్దర్ ఉన్నది కలెక్షన్లకు కాదు..కాస్త విలువ కాపాడండి..

**గొప్ప నాయకులని చెబుతూ...**

**ఆంబోతుల్లా అరుస్తూ.!**

**మంచి విద్యా కావాలంటే ముందు మౌళిక సదుపాయాలు ముఖ్యం..**

**రూ. 65 లక్షలతో ఫరూక్ నగర్ హైస్కూల్ అదనపు తరగతి గదులకు శంకుస్థాపన..**

**ప్రతిపక్షాలపై ఛలోక్తులు విసిరిన ఎమ్మెల్యే..**

**మున్సిపాలిటీలో పలు అభివృద్ధి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే శంకర్..**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పాఠశాలల్లో విద్యార్థుల నాణ్యమైన విద్య అందాలంటే ముందు సరైన మౌళిక సదుపాయాలు ఉండాలని ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..మంగళవారం మున్సిపాలిటీలోని 1 వార్డులో కమిషనర్ సునీత ఆధ్వర్యంలో సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేశారు.ఇందులో భాగంగా ఫరూక్ నగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు.జానంపేట జడ్.పి.హెచ్.ఎస్ (ఫరూక్ నగర్ హైస్కూల్) ఉన్నత పాఠశాలకు గాను రూ. 65 లక్షలతో ఫరూక్ నగర్ హైస్కూల్ అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మంచి నాయకులు కావాలన్నా,సమాజానికి మంచి చేయాలన్నా మంచి చదువు ముఖ్యమని,అందుకోసం పాఠశాలలో పూర్తి స్థాయిలో మౌళిక సదుపాయాలు ఉండాలని సూచించారు.గత ప్రభుత్వ పాలకులు విద్యా వ్యవస్థను విధ్వంసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.భవనాలను శిధిలాలుగా మార్చిందని విమర్శించారు.విద్యార్థుల మేధస్సును నిర్వీర్యం చేసింది.ఆంబోతుల్లా అరవడం తప్ప గత ప్రభుత్వ పాలకులు చేసింది ఏమీ లేదు. కానీ కాంగ్రెస్ అక్షర కాంతులకే తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం స్థానిక ఎంఈఓ మనోహర్ ఆధ్వర్యంలో ఎన్సీసీ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ,పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించి నాణ్యత ప్రమాణాలను పెంచాలన్నది ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని అన్నారు.అందుకే పాఠశాల భవన నిర్మాణాలు,ఏకీకృత పాఠశాల అభివృద్ధి చేపట్టారని వివరించారు.ఉపాధ్యాయుల పదోన్నతుల ద్వారా వారిని మరో అడుగు ముందుకు వేయించి చక్కని బోధన చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.గత పాలకుల పదేళ్ల వైఫల్యం వల్ల నియోజకవర్గంలో బడులన్నీ పాతబడిపోయని,కనీసం ప్రహారీలు కూడా లేని స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకువచ్చి కొందుర్గులో ఏకీకృత పాఠశాల,మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధి వంటి కార్యక్రమాలు చేయించడం



జరిగిందన్నారు.ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవాన్ని కూడా స్వయంగా సిఎం రేవంత్ రెడ్డి ద్వారా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.గత పాలకులు మన ప్రాంత చారిత్రాత్మక పాఠశాలలపై వివక్ష ప్రదర్శించి,కాలయాపన చేశారు తప్ప ఇక్కడ ఒరగపెట్టిందేమి ఏమీ లేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనోహర్,ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి తదితర అధ్యాపక బృందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 24న తన పుట్టిన రోజు సందర్భంగా ముందస్తుగా

# ఐదు వేల మంది తల్లులకు కేసీఆర్ కిట్లను అందించిన

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. సబితా ఇంద్రారెడ్డి..

### "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ భవన్ లో కేసీఆర్ కిట్ల పంపిణీ..







**ప్రజావినికిడి,(హైదరాబాద్):**కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే రేవంత్ సర్కార్ కిట్లను ఇవ్వడం లేదు.కేసీఆర్ కిట్ లతో మాతాశిశు మరణాలు తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయికేసీఆర్ కు మంచి పేరు వస్తుందన్న ఉక్రోశంతోనే రేవంత్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వడం లేదన్నారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన కేసీఆర్ కిట్లతో మాత శిశు మరణాలు గణనీయంగా తగ్గి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగాయన్నారు.తన పుట్టిన రోజు సందర్భంగా కేసీఆర్ కిట్లను ఇస్తానని ప్రకటించిన కేటీఆర్, "గిఫ్ట్ ఏ స్మైల్" లో భాగంగా హైదరాబాద్ కు చెందిన తల్లి బిడ్డలకు తెలంగాణ భవన్లో కేసీఆర్ కిట్లను అందించారు.గత 20 నెలల నుంచి కేసీఆర్ కిట్లను ఇవ్వకపోవడంతో చాలా మంది తల్లులు బాధపడుతున్నారని కేటీఆర్ చెప్పారు. అందుకే తన పుట్టిన రోజు సందర్భంగా 5 వేల మంది తల్లులకు సిరిసిల్లలో కేసీఆర్ కిట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు.2014 కు ముందు నేను రాను బిడ్డో సర్కారు దవఖానకు అని జనాలు భయపడేవారన్న కేటీఆర్, ముఖ్యమంత్రిగా కేసీఆర్ తీసుకున్న చర్యలతో సర్కార్ దవాఖానాకే పోవాలని జనాలంతా అనుకున్నారని చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చిన కేసీఆర్ కిట్లను గత 20 నెలల నుంచి రేవంత్ సర్కార్ ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. కేసీఆర్ మీద ఉన్న అంతులేని ద్వేషం, కోపమే ఇందుకు కారణమని విమర్శించారు.



# స్వశక్తిని చాటండి.. కోటి వెలుగులు అందుకోండి..

## మహిళలతో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు.. అసెంబ్లీ పరిధిలో 3,418 చెక్కులు అందజేత.. చెక్కుల విలువ 3.29 కోట్లు..

### మంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే శంకర్.. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి నాయకులు.. కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకే పెద్ద పీట వేసింది.. ఉపాధి దిశగా వారిని ఉన్నతికి చేర్చేందుకు రంగం సిద్ధం చేసింది.. మహిళలు మీ శక్తిని చాటండి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్దేశించినట్లుగా కోటిని దాటి కోటీశ్వరులుగా వెలుగొందండి..అంటూ మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.షాద్ నగర్ పట్టణంలోని రెడ్ రోజ్ గార్డెన్ లో మంగళవారం ఇందిరా మహిళా శక్తి కింద 3418 మంది మహిళా సంఘాలకు రూ.3.29 కోట్లు చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గతంలో వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇచ్చి వ్యాపార,కుటీర పరిశ్రమల దిశగా ప్రోత్సహించడం జరిగిందని,ఇప్పుడు మళ్లీ అలాంటి ప్రయోజనం కరమైన పథకాన్ని ఇందిరా శక్తి రూపంలో ప్రభుత్వం ముందుకు తెచ్చిందని గుర్తు చేశారు. మహిళలు విడివిడిగా వ్యాపారాలు చేసి గడ్డి పోచల్లా మిగిలిపోకుండా, కలిసికట్టుగా వ్యాపార రంగంలోకి వెళ్లి గడ్డిమోపులా మారాలని అప్పుడే వారి ఆర్థిక శక్తి బలంగా ఉంటుందని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రజల జీవితాలను మార్చే ప్రయోజనకరమైన పథకాలని కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకువస్తుందన్నారు. ఇందులో భాగంగానే మహిళలను పారిశ్రామిక రంగంలోనూ,వ్యాపార రంగాలలోనూ ముందుకు తీసుకెళ్లాలని దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వెల్లడించారు. మహిళల కోసం గోదాముల నిర్వహణ,క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ,పెట్రోల్ బంకుల నిర్వహణ లాంటి ఎన్నో కార్యక్రమాలను వ్యాపారాల రూపంలో చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది అన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా తమ ప్రభుత్వం ప్రజల కోసం, ముఖ్యంగా మహిళల కోసం ఎంతో శ్రమిస్తుందని దీనిని అర్థం చేసుకొని మహిళలు తమకు ఆశీస్సులు అందించాలని పేర్కొన్నారు.

**అప్పులు నెత్తిన రుద్దారు..**

గత పాలకులు పదేళ్ల పాలనలో విద్యను పట్టించుకోలేదు,వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేశారు.మహిళల కోసం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు.. కానీ కోట్లాది రూపాయలు అప్పులు మాత్రం చేశారని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు.గత ప్రభుత్వం తీసుకున్న అప్పులకు నెలకు ఏడు కోట్ల రూపాయల చొప్పున మిక్కిలిస్తున్నామని ఇంత చేసిన మహిళలను విస్మరించలేదని గుర్తు చేశారు.పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని దుస్థితి గత ప్రభుత్వానిదని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఈనెల 25 నుంచే కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని స్పష్టం చేశారు.రాబోయే సంవత్సర కాలంలో కోటి మంది మహిళలను సులువుగా కోటీశ్వరులను చేస్తామని ఆయన స్పష్టం చేశారు.తమ ప్రభుత్వం దశలవారీగా హామీలు నెరవేర్చుకుంటూ వస్తుందని,ఉచిత బస్సు,ఉచిత కరెంటు వంటివి ఇందులో భాగమే అన్నారు. త్వరలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అన్నారు.తమ ప్రభుత్వం 98 రోజుల్లో 90 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా రూపంలో చెల్లించిందని స్పష్టం చేశారు. అంతకుముందు రైతు రుణమాఫీ కూడా చేయడం జరిగిందని అన్నారు.ప్రజా పాలన ద్వారా ప్రతి ఒక్కరికి పథకాలు వర్తించేలా కృషి చేశామని స్పష్టం చేశారు.షాద్ నగర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతగానో అభివృద్ధి చేస్తున్నాడని,అతనే నియోజకవర్గ ప్రజల భవిష్యత్తుకు భరోసా అన్నారు. ముఖ్యమంత్రితో కొట్లాడి అభివృద్ధి పనులను సాధించడంలో ఆయన ముందు వరసలో ఉంటారని స్పష్టం చేశారు.

**సోలార్ ప్లాంట్ లు..**

మహిళల కోసం కొత్తగా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా ప్రభుత్వం కల్పిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.ఈ సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ తయారు చేస్తే కోటి రూపాయల వరకు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

**ఇది తథ్యం.. ఇదే సత్యం: ఎమ్మెల్యే**

కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయబోతున్నారు.ఇది తథ్యం.. ఇదే సత్యం..అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.అధికారంలోకి రాగానే ఉచిత బస్సులు,ఉచిత కరెంటు,చౌక ధరకు గ్యాస్ వంటి కార్యక్రమాలు మహిళల కోసమే చేపట్టడం జరిగిందన్నారు.ఇప్పుడు మహిళల కోసం ప్రత్యేకంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో ప్రయోజనకరమని స్పష్టం చేశారు.తీసుకున్న డబ్బులు సక్రమంగా కడితే తిరిగి రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత కెసిఆర్ పాలనలో మహిళా శక్తి పూర్తిగా నిర్వీర్యమైందని పేర్కొన్నారు.బంగారు తెలంగాణ అని చెప్పి బాతు గుడ్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకులను నమ్మవద్దని,సోనియాగాంధీ,రాహుల్ గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడిచే కాంగ్రెస్ పార్టీని మాత్రమే నమ్మాలని స్పష్టం చేశారు.కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు వంటి కార్యక్రమాల ద్వారా ఇచ్చిన ప్రతి హామీని సీఎం నెరవేరుస్తున్నాడని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ అన్ని వర్గాల ప్రజల కోసం చాలా కార్యక్రమాలను చేపట్టబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి స్థానిక నాయకులు మహిళా సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు ఆహార భద్రత రేషన్ కార్డు ఎంతో కీలకం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు.
- రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.
-ప్రతి పథకం మహిళల పేరునే అందిస్తున్నాం.
-వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి.
- ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ మంజూరు చేస్తాం.






**ఏటూరునాగారం/జులై 22 ప్రజావినికిడి ,**
రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా ఆహార భద్రత, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ప్రజా పాలన ప్రగతి పథంలో భాగంగా ఎస్ఎస్ తాడ్వాయి, ఏటూర్ నాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండల కేంద్రాల్లో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క ఆహార భద్రత నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంలలో కన్నాయిగూడెం. మండలంలో రైతు వేదిక ఆవరణలో ఆహార భద్రత, రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణి చేసిన మంత్రి సీతక్క మాట్లాడుతూ 2013 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రతి ఒక్కరికి కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఆహార భద్రత చట్టం తీసుకురావడం జరిగిందని, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలు కడుపునిండా తిండి తినలేక పోవడానికి గ్రహించి నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. మన రాష్ట్రంలో పండించిన సన్న వడ్లకు 5, వందల రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా ఇక్కడ పండించిన సన్నబియ్యాన్ని ధనవంతుడు తింటున్న విధంగానే పేదలు తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను మహిళల పేరున్నే అందిస్తున్నామని, వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గతంలో ప్రైవేటు రంగాలలో రుణాలు పొందిన మహిళలు వడ్డీల పై వడ్డీలు కట్టి ఆర్థికంగా నష్టపోయారని, అలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మహిళలకు రుణాలు ఇవ్వడానికి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదల ఆందోళన చెందవద్దని,



దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షతతో ఉందని మంత్రి సీతక్క తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందనన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నా మనన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోహదపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్పీ శివం ఉపాధ్యాయ, ఏటూరునాగారం, సిఐ శ్రీనివాస్, కన్నాయిగూడెం తహసీల్దార్ ఎస్ది సర్వర్, కన్నాయిగూడెం. మండలం ఇంచార్జి ఎంపిడివో సాజిదా భేగం, కన్నాయిగూడెం, ఎస్సై వెంకటేష్, కన్నాయిగూడెం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గణేష్, పలు సంబంధిత శాఖల అధికారులు, కన్నాయిగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అప్సర్ పాషా, కాంగ్రెస్ పార్టీ కన్నాయిగూడెం మండల ఇంచార్జి జాడి రాంబాబు, మాజీ ఎంపిటిసి, లు సర్పంచ్ లు, మహిళాలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారం!

**జులై 22 ప్రజావినికిడి ,**
పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా చేయడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా... అనుమానాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోడీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించమో లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడమో జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు. కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోడీ అడ్డుపడ్డాడు. ఆతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోడీ వ్యూహం ఉండేవుంటుంది. పార్లమెంటు ప్రారంభంకావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయ న్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్లు పదవీకాలం



ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖఢ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది.

ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదలయ్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు- లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధానమంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది. అయితే ధన్‌ఖడ్ మోడీకి ఇష్టమైన వ్యక్తిగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..అంతే అనూహ్యంగా రాజీనామా చేసి వెళ్లిపోవడమనే చర్చ మాత్రం అనుమానాలను రేకెత్తిస్తూనే ఉంటుంది.

## మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

### ప్రయాణకులు, సిబ్బంది దిగాక మంటలు

### అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు

న్యూఢిల్లీ**జులై 22 ప్రజావినికిడి ,**




ఎయిర్ ఇండియా ఫ్లయిట్.. ఈ మాట వింటే చాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన గుర్తుకొస్తుంది. అంతే కాదు ఇటీ-వల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు సైతం భయాన్ని పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. పరుగులు పెట్టించింది. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి ఢిల్లీకి వచ్చింది. సాయంత్రం 6 గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో ప్యాసింజర్లు కిందకు దిగారు. ఆ తర్వాత విమాన సిబ్బంది కూడా బయటకు వచ్చారు. ప్యాసింజర్లు, సిబ్బంది అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో.. విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ, భద్రతా అధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణంగా విమానం కొంత భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. ప్రయాణికులు, సిబ్బంది అంతాసురక్షితంగా ఉన్నారని తెలిపింది. విమానంలోని ఆక్సిలరీ పవర్ యూనిట్ లో మంటలు చెలరేగినట్లు గుర్తిచామంది. మంటలు చెలరేగడానికి కారణమేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో దాదాపు 271 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన దేశపౌరులు పూర్తిగా మరువకముందే మరోసారి ఎయిర్ ఇండియా విమానంలో ప్రమాదం జరగడం ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తిస్తోంది. మొత్తానికి ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకపోవడంతో ప్రయాణికులు, అధికారులు, ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

-------------

## ఐటి మినహాయింపులో కాంగ్రెస్‌కు చుక్కెదురు

### 199 కోట్లకు పన్ను చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశం




న్యూఢిల్లీ**జులై 22 ప్రజావినికిడి్,)**పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని ఆదాయపన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. రూ.199 కోట్ల విరాళాలపై ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని, చట్టప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఆదాయపన్ను రిటర్న్‌ల గడువు తేదీ డిసెంబర్ 31, 2018లో ముగియగా.. నిర్ణీత గడువులో రిటర్నులు దాఖలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. 2019 ఫిబ్రవరి 2న వాటిని దాఖలు చేసింది. రూ.199 కోట్ల విరాళంలో రూపంలో వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరింది. అయితే, దీనిని 2019లో పరిశీలించిన ఐటీ- అధికారులు.. దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్లు- కనుగొన్నారు. ఒక్కొకరి నుంచి గరిష్ఠంగా రూ.2వేల వరకు మాత్రమే విరాళం ఇచ్చే ఆస్కారం ఉండగా.. 14.49లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్లు- గుర్తించారు. పన్ను మినహాయింపు విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీశాఖ అధికారులు.. మొత్తానికి పన్ను చెల్లించాలంటూ నోటీసులు పంపించారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (అప్పీల్స్) సమర్థించారు. అనంతరం ఇన్‌కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లినప్పటికీ తాజాగా అక్కడ కూడా చుక్కెదురైంది. దీంతోఆదాయపన్ను నోటీసుకులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి చుక్కెదురయ్యింది.

------

## వైకుంటం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం

### తిరుమల కార్యాలయాలన్నింటికి ఒకే పరిపాలనా భవనం

### అలిపిరి వద్ద సదుపాయాల కోసం కమిటీ నియామకం

### ఒంటిమిట్ట రామాలయంలో నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ

### టిటిడి పలుకీలక నిర్ణయాలు...వెల్లడించిన ఇవో,ఛైర్మన్



తిరుమల**జులై 22 ప్రజావినికిడి ,**
తిరుమలలో రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్-3 నిర్మించేందుకు.. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయించినట్లు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇవో శ్యామలారావు తెలిపారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా పరిపాలనా భవనం నిర్మించాలని నిర్ణయించామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి మంగళవారం సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు ఛైర్మన్ బార్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణంపై చర్చించామని... కమిటీ- నివేదిక మేరకు ఈ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సామాన్య భక్తులకు అదనంగా వసతి సదుపాయలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అలిపిరి వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ఓ కమిటీని నియమించనున్నట్లు ప్రకటించారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణ అధ్యాయనానికి ఓ కమిటీ వేయనున్నట్లు- వివరించారు. శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే విధంగా కో ఆర్డినేటర్ల నియామకానికి ఆమోదం తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదించారు. కల్యాణకట్టల వద్ద పారిశుద్ధం పెంపునకు, తిరుమలలో పరిపాలన భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. పాత భవనాలని తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఆమోదించారు. ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభించనున్నారు. రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 320 ఆలయాలకు మైక్ సెట్లు- ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 700 మంది వేద పారాయణదారుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ.18కోట్ల నిధులు కేటాయించ నున్నారు. 600 మంది వేద పారాయణదారులకు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఆమోదించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలోని పలు దేవాలయాల వద్ద భజన మండలాల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఒంటిమిట్ట రామాలయంలో ఆగస్టు నుంచి అక్కడ మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. ఏఐ టెక్నాలజీ అమలుకు విధానపరంగా కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బీఆర్ నాయుడు చెప్పారు. దీన్ని అధిగమించేందుకు రెండు ప్రముఖ సంస్థలు కసరత్తు చేస్తున్నాయన్నారు. త్వరలోనే ఏఐ సాంకేతికత అమలు చేసి భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పిస్తామని తెలిపారు. హిందూయేతర ఉద్యోగులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని ఆయన చెప్పారు. అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని.. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తితిదే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. ఎక్కువ సమయం వేచి ఉండకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలిపిరి, శ్రీవారి మెట్టు- నడకమార్గంలో వచ్చేవారికి మెరుగైన వసతులు కల్పిస్తాం. శిలాతోరణం, చక్రతీర్థం సమగ్రాభివృద్ధికి ఆర్కిటెక్చరల్ కన్సల్టెన్సీ నియామకంపై చర్చించాం. వసతి గదుల కోసం వేచి ఉండేవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం చర్యలు చేపడతాం. తితిదే తరఫున ఆలయాల విస్తరణపై ఆలోచనలు చేస్తున్నాం. శ్రీవారి సేవకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకొస్తున్నాం. డిజిటల్, సోషల్ మీడియా ద్వారా భక్తులకు జరిగే మోసాలను నివారించే అంశంపై చర్చించాం. తితిదేలో 142 మంది కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయించామని తెలిపారు. తిరుమలలో భక్తుల వేచి ఉండేందుకు అనువైన నిర్మాణాలు ఎలా చేయాలనే దానిపై కన్సల్టెన్సీని నియామకం చేపడతాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు విడుదల చేస్తాం. కడపలో వేల సంవత్సరాల చరిత్ర గల శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ఈవో తెలిపారు.

## త్వరలో ఆడబిడ్డ నిధి పథకం

### ఇచ్చిన హామీ అమలుకు కసరత్తు -మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి



నంద్యాల,**జులై 22 ప్రజావినికిడి ,**ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వడివడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆడబిడ్డ నిధి పథకానికి రూపకల్పన చేశారు. ఈ పథకంలో భాగంగా ప్రతి మహిళకు కూటమి ప్రభుత్వం నెలకు రూ.15000 అందించనుంది. ఈ పథకం ప్రకారం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న వారికి బ్యాంకు ఖాతాలో రూ.15000 జమ చేయనున్నారు. ఈ పథకంపై మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఆడబిడ్డ నిధిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లి, ఉద్యోగం వచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధితో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చెప్పిన మాట చేసి చూపించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని అభివర్ణించంచారు. మంగళవారం నంద్యాల జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను చాలామంది అవహేళన చేశారని... కాని ప్రజలు విశ్వసించారు, గెలిపించారని అన్నారు. దుర్వేసి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో సుంకులమ్మ గుడిని నిర్మిస్తామని మాటిచ్చారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పూజారికి ప్రతినెల రూ.10 వేలు ఇవ్వనున్నామని ప్రకటించారు. నంద్యాల జిల్లాలో 47 ఆలయాలకు రూ. 43 కోట్లు- కేటాయించామని చెప్పుకొచ్చారు. కాల్వబుగ్గ ఆలయానికి రూ.4కోట్లు- ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభత్వంలో రైతుల పుస్తకాలపై జగన్ ఫొటో వేయించుకున్నారని విమర్శించారు. రైతుల భూములను ప్రభుత్వ భూమి పేరుతో రుణం తీసుకోవాలని వైసీపీ కుట్ర చేసిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు.



# శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక


## ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది. ఓ అభిమానిగా హరీశ్ శంకర్ ఆయన్ని అద్భుతంగా చూపించనున్నారని అర్థమవుతోందని పోస్ట్ పెట్టారు. దీనికి దర్శకుడు రిప్లై ఇస్తూ.. 'తరతరాలుగా.. నరనరాల్లో ఆయనపై అభిమానం ఉప్పొంగుతోంది' అని అన్నారు.

# ఎన్టీఆర్ కోసం కథం సిద్ధం చేస్తున్న బాబీ

టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నీకల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.







# 'అవతార్ 3' సూపర్ అప్‌డేట్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రేమికులను కట్టిపడేయగల సత్తా ఉన్న దర్శకుడు జేమ్స్ కామెరూన్. ఆయన దర్శకత్వంలో 2009 సంవత్సరంలో వచ్చిన అవతార్ సినిమాను అప్పట్లో అద్భుతం, మహా అద్భుతం అనుకోవడం జరిగింది. 2022లో అంతకు మించి అన్నట్లుగా అవతార్ 2 తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఆయన అవతార్ కోసం సృష్టించిన ప్రపంచంను ప్రేక్షకులు మరోసారి ఆస్వాదించారు. మరో వరల్డ్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అవతార్ 2 దక్కించుకున్న విషయం తెల్సిందే. అవతార్ 2 తో పాటు అవతార్ 3 ని సైతం జేమ్స్ కామెరూన్ ప్రకటించిన విషయం తెల్సిందే. 2022లో అవతార్ 2 రాగా, 2025 లో అవతార్ 3 రానున్నట్లు ప్రకటించారు. అవతార్ 2 ను 2022, డిసెంబర్ 16న విడుదల చేయడం జరిగింది. అవతార్ 3 సినిమాను 2025, డిసెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈ విషయాన్ని మరోసారి అధికారికంగా ప్రకటిస్తూ అవతార్ 3 కొత్త పోస్టర్‌ను దర్శకుడు జేమ్స్ కామెరూన్ విడుదల చేశారు. అవతార్ సినిమా ట్రైలర్ ను ఈనెలలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. అవతార్ 3 సినిమా యొక్క మొదటి ట్రైలర్‌ను హాలీవుడ్ మూవీ 'ది ఫెంటాస్టిక్ ఫోర్ : ఫస్ట్ స్టెప్స్' సినిమాతో రిలీజ్ చేయబోతున్నారు. ట్రైలర్ ను ఈ సినిమా స్క్రీనింగ్‌కు ముందు ప్రదర్శించబోతున్నట్లుగా హాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. అవతార్ 3 ట్రైలర్ అంచనాలను మించి ఉంటుందని తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాల్లో పండుగ వాతావరణం

పవన్ కళ్యాణ్‌కి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. టాలీవుడ్‌లో అత్యధిక ఫ్యాన్ బేస్ ఉన్న హీరోల జాబితాలో పవన్ కళ్యాణ్ ముందు వరుసలో ఉంటాడు. పైగా పవన్ ఫ్యాన్స్ యావరేజ్ ఏజ్ 25 ఏళ్ల నుంచి 30 ఏళ్లు అని చెప్పుకోవచ్చు. అందుకే ఆయన సినిమా విడుదల కాబోతుంది అంటే రచ్చ మామూలుగా ఉండదు. ఆయన నుంచి సినిమా వచ్చి చాలా కాలం అయింది. ఆయన రాజకీయాల్లో బిజీ కావడం, ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోవడం వంటి కారణాల వల్ల సినిమాలు ఆలస్యం అవుతూ వచ్చాయి. నాలుగు.. ఐదు ఏళ్ల క్రితం ప్రారంభం అయిన ఈ సినిమాలను పవన్ కళ్యాణ్ ఇప్పుడు పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అయ్యారు. క్రిష్ దర్శకత్వంలో మొదలైన హరిహర వీరమల్లు సినిమా ఆలస్యం కావడంతో దర్శకుడి చేతులు మారింది. జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పూర్తి అయిన ఈ హరిహర వీరమల్లు సినిమాను జులై 24న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. మరో రెండు రోజుల్లో సినిమా విడుదలకు సిద్దంగా ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో టికెట్ల రేట్ల విషయంలో ఒక క్లారిటీ వచ్చింది. అడ్వాన్స్ బుకింగ్స్ మొదలు అయ్యాయి. పవన్ ఎప్పుడూ లేనిది ఈ సినిమా విషయంలో చాలా నమ్మకంగా మాట్లాడుతున్నారు. ఎప్పుడూ సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియా ముందుకు రాని పవన్ కళ్యాణ్ ఈసారి మీడియాతో మాట్లాడాడు, ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కూడా చాలా గట్టిగానే తన వాయిస్‌ను సినిమా గురించి వినిపించారు. పవన్ మాటలతో రెచ్చి పోయిన ఫ్యాన్స్ ఫస్ట్ డేను ఎంజాయ్ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లను అలంకరించే పని ఇప్పటికే ప్రారంభం అయ్యింది. క్వింటాల్స్ లో పేపర్స్‌ను థియేటర్‌లలో జల్లేందుకు గాను అభిమానులు ఇప్పటికే కట్టింగ్స్ రెడీగా పెట్టుకున్నారు. అంతే కాకుండా భారీ కటౌట్‌లు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగు రాష్ట్రాల్లో



సినిమా విడుదల కాబోతున్న థియేటర్ల వద్ద పండుగ వాతావరణం ఇప్పటికే ప్రారంభం అయింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లు గత రెండు మూడు నెలలుగా మినిమం ప్రేక్షకులు లేక పోవడం వల్ల మెయింటనెన్స్ లేకుండా ఉన్నాయి. ఇప్పుడు వాటి దుమ్ము దులిపేందుకు యాజమాన్యాలు సిద్ధం అవుతున్నాయి.

# మేఘాలాయ ఘటన ఆధారంగా మూవీ

## ర్యూమర్లను ఖండించిన అమీర్ బృందం

సితారే జమీన్ పర్ విజయం తర్వాత బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్ట్‌గా మేఘాలయ 'హనీమూన్ మర్డర్ కేసు' ను తీయబోతున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. కొత్తగా పెళ్లయిన రాజా రఘువంశీ హత్యకు గురికావడం, అతని భార్య సోనమ్ ఈ కేసులో నిందితురాలిగా ఉండటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన ఆధారంగా ఆమిర్ ఖాన్ ఒక క్రైమ్ థ్రిల్లర్ నిర్మించేందుకు ఆసక్తిగా ఉన్నారని, కేసు వివరాలను నిశితంగా పరిశీలిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆమిర్ ఖాన్ తన టీమ్ ద్వారా స్పష్టం చేశారు. మేఘాలయ హత్య కేసు ఆధారంగా తాను ఎటు- వంటి సినిమాను తెరకెక్కించడం లేదని ఆమిర్ తెలిపారు. మరోవైపు ఆమిర్ ఖాన్ ప్రస్తుతం తన నిర్మాణ సంస్థలో పలు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే తన కొడుకుతో ఎక్‌దిన్ చిత్రాన్ని నిర్మిస్తున్న ఆయన తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి ఒక సూపర్ హీరో సినిమా చేయనున్నారు. ఇది 2026 ద్వితీయార్థంలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే 'మహాభారతం' అనే తన డ్రీమ్ ప్రాజెక్ట్‌పై కూడా పనిచేస్తున్నారు.

--------------

# సన్ ఆఫ్ సర్దార్ 2.. ట్రైలర్ విడుదల




బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సన్ ఆఫ్ సర్దార్ 2. విజయ్ కుమార్ అరోరా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాల్ థాకుర్ కథానాయికగా నటించబోతుంది. రాజమౌళి దర్శకత్వంలో సునీల్ హీరోగా వచ్చిన మర్యాద రామ సినిమాను హిందీలో సన్ ఆఫ్ సర్దార్ అని రీమేక్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇదే సినిమాకు సన్ ఆఫ్ సర్దార్ 2 అంటూ సీక్వెల్‌ను తీసుకువస్తున్నారు మేకర్స్. ఇప్పటికే ఫస్ట్‌లుక్‌తో పాటు- - ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదటగా జూలై 25న విడుదల చేయబోతున్నట్లు- ప్రకటించిన చిత్రబృందం అనుకోని కారణాల వలన వారం వాయిదా వేసింది. దీంతో ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కొత్త ట్రైలలర్‌ను పంచుకుంది.

# కోపాన్ని వదిలేయమన్న రజనీ: మోహన్ బాబు



రజనీకాంత్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని నటుడు మోహన్‌బాబు చెప్పారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన రజనీకాంత్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. ఐదు దశాబ్దాలకు పైగా తమ మధ్య అనుబంధం ఉందని తెలిపారు. రజనీకాంత్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి. మా ఇద్దరి మధ్య 50 ఏళ్లకు పైగా అనుబంధం ఉంది. నేను అతడిని 'ఏయ్ బ్లడీ తలైవా' అని ముద్దుగా పిలుస్తాను. మా మధ్య అంత చనువు ఉంది. 50 ఏళ్ల క్రితం మా వద్ద ఏమీ లేనప్పుడు నటులుగా పరిచయం కాకముందు మద్రాసు ప్లాట్‌ఫామ్‌పై మొదటిసారి కలుసుకున్నాం. అప్పటినుంచి మా బంధం కొనసాగుతోంది. రోజులో కనీసం 3, 4 సార్లైనా మెసేజ్ చేసుకుంటాం. ఇటీవల కలిసినప్పుడు అతడు ఒకమాట చెప్పాడు. 'నాకు గతంలో ఎంత కోపం ఉండేదో నీకు తెలుసు. నేను తర్వాత కాలంలో దాన్ని వదిలేశాను. నువ్వెందుకు వదల్లేకపోతున్నావు. పుస్తకాలు చదవడం కాదు.. అందులోని సారాంశాన్ని అర్థం చేసుకొని కోపాన్ని వదిలెయ్' అని సలహా ఇచ్చాడు' అని మోహన్‌బాబు గుర్తుచేసుకున్నారు. రజనీ హైదరాబాద్ వచ్చిన ప్రతిసారీ మోహన్‌బాబుని కలుస్తుంటారు. ఈవిషయాన్ని సందర్భం వచ్చినప్పుడల్లా ఇద్దరూ వెల్లడిస్తూనే ఉంటారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613